# మున్సిపాలిటీగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దే..


బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న వాల్మీకి సంఘం బోయ యువకులు, రైతులు


వడ్డేపల్లి మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ కరుణ

వడ్డేపల్లి, నవంబర్ 15 : వడ్డేపల్లిని మున్సిపాలిటీగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కరుణ అన్నారు. బుధవారం పట్టణంలో పలు వార్డులలో పర్యటించి కారు గుర్తుకు ఓటేయ్యాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వడ్డేపల్లిని మున్సిపాలిటీగా మార్చి కోట్లాది రూపాయల నిధులను కేటాయించి అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌దేనన్నారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి పదేండ్లలో చేసి చూపించిందన్నారు. ఆయా వార్డుల్లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు వేశారని, దవఖాన మరమ్మతులు, కొత్త గా పల్లె దవఖానలు ఇలా అనేక అభివృద్ధి పనులు చేశా రన్నారు. వీరి వెంట నాయకులు కౌన్సిలర్ లలితమ్మ, శ్రీనివాస చౌదరి, తోట రవి, మాదన్న, రంగస్వామి, నాగులు తదితరులు పాల్గొన్నారు

**బీఆర్ఎస్ గెలిస్తేనే మరింత అభివృద్ధి**

అయిజ, నవంబర్ 15 : బీఆర్ఎస్ గెలుపుతోనే మండలంలో మరింత అభివృద్ధికి అడుగులు పడతాయని మండల సీనియర్ నాయకుడు ఎక్లాస్‌పురం నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో గ్రామానికి చెందిన వాల్మీకి బోయ యువకులు, రైతులు నర్సింహా డ్డిని కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు గెలుపునకు కృషి చేస్తామని మద్దతు ప్రకటించారు. సీఎం కేసీఆర్ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నాడని ఆయన తెలిపారు. గత ప్రభుత్వాలు మాయమాటలు చెప్పాయని, బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సారథ్యంలో అసెంబ్లీలో రెండుసార్లు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపిన ఘనత ఉందన్నారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి చలువతో నియో జకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్, వెంకటేశ్‌గౌడ్, వాల్మీకి బోయ యువకులు, రైతులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు గడువు పొడిగింపు

అయిజ, నవంబర్ 15 : ఓపెన్ స్కూల్‌లో టెన్త్, ఇంటర్ ప్రవేశం పొందేందుకు ఈ నెలా 30 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని జీహెచ్ఎం రాములు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు స్టడీ ధ్రువీకరణ పత్రాలతో పాఠశాల కోఆర్డినేటర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని పట్టణ, మండల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆర్థికసాయం అందజేత

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 15 : మండల కేంద్రానికి చెందిన రాజశేఖర్ అనారోగ్యంతో బుధవారం రోజు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ రవి బాధిత కుటుంబానికి పరా మర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట వెంకటన్న, వల్లూరు కృష్ణ, భద్ర, రాము, పరశరాముడు, పరమేశ్ తదితరులు ఉన్నారు.

## వాహనాల తనిఖీ


బొంకూరులో వాహనాలను తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు

ఉండవెల్లి, నవంబర్ 15 : మండలంలోని బొంకూరు గ్రామం అంతర్రాష్ట్ర రహదారిపై ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు వాహనాలను బుధవారం తనిఖీ చేశారు. ఓటర్లను ప్రభావితం చేసే వస్తువులు, మద్యం, నగదు తరలింపును అరికట్టేందుకే తనిఖీలు నిర్వహిస్తున్నట్లు స్క్వాడ్ అధికారి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 30 వరకు ఎవరు కూడా రూ.50 వేలకు మించి నగదును తీసుకెళ్లకూడదని, వివిధ వ్యాపారులు స్టాక్‌కు సంబంధించిన వస్తువులకు జీఎస్టీ బిల్లులు, క్యాష్ బిల్లుబుక్ విధిగా వెంట ఉంచుకోవాలని వాహనదారులకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు.

## వేలంపాటలో రూ.కోటీ34 లక్షల ఆదాయం


వేలం పాటలో పాల్గొన్న ఆలయ సిబ్బంది, భక్తులు

అలంపూర్, నవంబర్ 15 : బుధవారం జోగులాంబ ఆలయాల్లో వివిధ వేలంపాటలో ఆలయానికి రూ.కోటీ34 లక్షల ఆదాయం లభించింది. ఈవో పురేందర్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల కాల పరిమితితో వేలం పాట నిర్వహించారు. శౌచా లయాల నిర్వహణ కోసం శివరాముడు రూ.6లక్షల, పూజా సామాగ్రి విక్రయాలకు ఆంజనేయులు రూ.55.20 లక్షలు, పుస్తకాలు, సీడీ క్యాసెట్లు, ఫ్యాన్సీ వస్తువులు తదితర వస్తువుల విక్రయాల హక్కు పట్టణానికి చెందిన సురేశ్ రూ.5లక్షల50 వేలకు, పార్కింగ్ వసూలుకు సత్య నగేశ్, కొబ్బెరి చిప్పలు పోగు చేసుకునేందుకు నిర్వహించిన వేలంపాటలో ఉషా రాణి రూ.12 లక్షలు దక్కించుకుందని ఈవో తెలిపారు. అన్ని వేలం పాటల ద్వారా ఆలయానికి సుమారుగా కోటి 33లక్షల90వేల ఆదాయం వచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 15 : ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకో వాలని ఎంపీడీవో రాఘవ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వల్లూరు గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గ్రామంలోని ఓటర్లందరు తప్పకుండా ఓటువేసే విధంగా అవగాహన కల్పించా రన్నారు. అదే విధంగా గ్రామంలోని మహిళలు తమ ఓటుహక్కును వినియోగించుకొని, మంచి సమాజ ఏర్పాటుకు కృషి చేయా లన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి దిలీప్‌కుమార్, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీలు, మహిళా సంఘాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.


వల్లూరులో ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో రాఘవ

# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

- 5 నామినేషన్లు విత్ డ్రా, బరిలో 13 మంది అభ్యర్థులు
- అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన ఆర్వో చంద్రకళ

అలంపూర్, నవంబర్ 15 : బుధవారం నిర్వహించిన నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమంలో ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ల పత్రాలను వెనక్కి తీసుకున్నట్టు ఆర్వో చంద్రకళ తెలిపారు. నామినేషన్ వేసిన 25 మంది అభ్యర్థుల్లో ఏడుగురు అభ్యర్థుల పత్రాలు పరిశీలనలో తిరస్కరించగా, 18 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్టు అధికారులు ప్రకటించారు. బుధవారం రోజు నిర్వహించిన నామినేషన్ల ఉపసంహరణలో అయిజకు చెందిన మేరమ్మ స్వతంత్ర అభ్యర్థి, వెంకట్రా మనగర్‌కు చెందిన విజయ్‌కుమార్ , శాంతినగర్‌కు చెందిన బంగి లక్ష్మణ్, అయిజ మండలం సంకాపురం గ్రామానికి చెందిన ప్రేమలత పల్లయ్య తెలంగాణ రాజ్య సమితి, అలంపూరు మండలం కోనేరు గ్రామానికి చెందిన రాజారమేశ్ తదితరులు మొత్తం ఐదుగురు సభ్యులు వారి నామినేషన్ల పత్రాలను ఉపసంహరించుకున్నట్టు పేర్కొన్నారు. నేటి వరకు మిగగా 13 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్టు వివరించారు.

**అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు**

డాక్టర్ ప్రసన్న కుమార్ బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తు, రాజగోపాల్ పెరుమళ్ల బీజేపీ కమలం పువ్వు గుర్తు, విజయుడు బీఆర్ఎస్ కారు గుర్తు, డాక్టర్ ఎస్.సంపత్‌కుమార్ కాంగ్రెస్ హస్తం గుర్తు కేటాయించారు. అయ్యప్పగారి సునీల్ బీఎస్పీ పార్టీ చెరుకు రైతు గుర్తు హెచ్.మద్దిలేటి ఆలిండియా సమతా పార్టీ పలక గుర్తు, లక్ష్మన్న డీఎస్పీ పార్టీ బ్యాటరీ టార్చ్ గుర్తు, లింగన్న ఏఐఎఫ్‌బీ పార్టీ సింహం గుర్తు, కె.గోపాల్ స్వతంత్ర్య అభ్యర్థి గ్యాస్ సిలిండర్ గుర్తు, పేరపోగు ప్రసంగి పీపీఐ పార్టీ, టీవీ గుర్తు బీసన్న స్వతంత్ర్య అభ్యర్థి హార్మోనీయం గుర్తు, పి.రాజు స్వతంత్ర్య అభ్యర్థి బ్రష్ గుర్తు, విజయ్‌బాబు స్వతంత్ర్య అభ్యర్థి రోడ్ రోలర్ గుర్తును కేటాయించారు.



గుర్తుల కేటాయింపులో అధికారులు

## ఆర్డీఎస్ ఆనకట్టకు నిలకడగా వరద


ఆర్డీఎస్ ప్రధానకాల్వలో పారుతున్న నీరు


అయిజ, నవంబర్ 15 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు వరద నిలకడగా కొనసాగుతోంది. బుధవారం ఆర్డీఎస్ ఆనకట్టకు 5,455 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, ఆనకట్టపై నుంచి దిగువన ఉన్న సుంకేసుల బ్యారేజీకి 4,940 క్యూసెక్కులు చేరుతున్నాయి. ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 515 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 8.7 అడుగుల మేర నీటి మట్టం ఉందని ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమా ర్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం వస్తున్న నీటితో ఆర్డీఎస్ ఆయకట్టుతో పాటు చెరువులను నింపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**టీబీ డ్యాంకు స్వల్పంగా వరద..**

కర్ణాటకలోని తుంగభద్ర జలా శయానికి వరద స్వల్పంగా చేరుతున్నది. ఇన్‌ఫ్లో 2,760 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 7,922 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 24.642 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. 1633 అడుగుల గరిష్ఠ నీటిమట్టానికి ప్రస్తుతం 1602.30 అడుగుల నీటి మట్టం ఉన్నట్లు డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

# టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 15 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ డ్రైవర్ పై కేసు నమోదైన ఘటన ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై అశోక్‌బాబు కథనం మేరకు మండలంలోని జయరామ్ తన టిప్పర్ నుంచి యాక్తాపూర్ గ్రామం నుంచి తిమ్మాపూర్‌కు అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమయంలో బుధవారం తెల్లవారుజామున ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను స్వాధీనం చేసుకొని డ్రైవర్ జయరామ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్